ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 03.09.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. సర్వే ఆఫ్ ఇండియా సమన్వయంతో అక్రమ నిర్మాణాలు తొలగించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. మహబూబాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటించి, వరద బాధితులను పరామర్శించారు.
2. రాష్ట్రంలో వరదల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో సహాయ చర్యలు ముమ్మరం చేయాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.
3. వరద బాధితులకు సహాయం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు.
4. భారత వాతావరణ శాఖ రాష్ట్రంలోని పలు జిల్లాలకు పసుపు హెచ్చరిక జారీ చేసింది.

**FLOODS KHAMMAM:**

ఖమ్మంలో భారీ వరదలకు ఆ ప్రాంతంలో అక్రమ ఆక్రమణలే కారణమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన సందర్భంగా ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ ఇంజినీర్లతో సంప్రదించి మున్నేరు వాగు రిటైనింగ్ వాల్‌ను పెంచుతామని తెలిపారు. సర్వే ఆఫ్ ఇండియా సమన్వయంతో చర్యలు చేపట్టి ఆక్రమణలు తొలగిస్తామని చెప్పారు. జిల్లాలో అత్యధికంగా 42 సెం.మీ వర్షపాతం నమోదైంది . ఇదివరకెన్నడూ ఇంత అత్యధికంగా వర్షం కురవలేదు. ప్రభుత్వం తీసుకున్న అప్రమత్తమైన చర్యల కారణంగా ఈ వరదలు, వర్షాల వల్ల ప్రాణ నష్టాన్ని తగ్గించగలిగామని ముఖ్యమంత్రి

పేర్కొన్నారు. వరదలపై మాజీ మంత్రి , బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మొదట బీఆర్ఎస్ నాయకుడు - పువ్వాడ అజయ్‌కుమార్ ఆక్రమణల సమస్యను పరిష్కరించాలని హరీశ్‌రావును కోరారు. ఆక్రమించిన భూమిలో పువ్వాడ అజయ్‌కుమార్ ఆసుపత్రిని నిర్మించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం – వరద సహాయాన్ని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసిందన్నారు. ముఖ్యమంత్రి నిన్న మహబూబాబాద్ జిల్లా , సీతారాం నాయక్ తండాను సందర్శించారు . అక్కడ వరద, వర్షాల పరిస్థితిని చూసి ఆవేదన వ్యక్తం చేశారు. సీతారాం నాయక్ తండాతో పాటు మూడు తండాలను గ్రామ పంచాయతీ హోదాకు పెంచే అంశాన్ని పరిశీలించేందుకు పరిస్థితిని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ మూడు తండాల్లో నివసించే ప్రజల కోసం ఇందిరమ్మ గృహ పథకం కింద కొత్త ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు ఆదేశాలు జారీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం సహాయం చేసి ఆదుకుంటుందని కూడా హామి ఇచ్చారు.

**PTC, KMM**

**HYDRA:**

కాగా, జలాశయాలను కాపాడి వరదలు రాకుండా నివారించే లక్ష్యంతో చెరువులు , నాలాల ఒడ్డున ఉన్న అన్ని దురాక్రమణలను తొలగించేందుకు హైడ్రా మాదిరి ఒక పటిష్టమైన వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహబూబా బాద్ కలెక్టరేట్లో ఈరోజు జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. గత మూడు రోజులుగా మహబూబాబాద్ జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల ఉత్పన్నమైన పరిస్థితిని రేవంత్ రెడ్డి సమీక్షించారు. సమీక్ష సమావేశానికి ముందు వర్షం , వరదల వల్ల ప్రభావితమైన కొన్ని ప్రాంతాలను ముఖ్యమంత్రి సందర్శించారు.

PN

హరీష్ రావు

వరద బాధితులకు సహాయం అందించడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. ఈరోజు ఖమ్మంలో వరద బాధితులను పరామర్శించడానికి వచ్చిన హరీష్ రావు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ , భవనాల పైన 12 గంటల పాటు ఉన్న వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వలేకపోయిందని, ఆరోపించారు. ఖమ్మంలో లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నా ఎన్డీఆర్ ఎఫ్ బలగాలను కానీ లైఫ్ బోట్లను గాని ఏర్పాటు చేసుకోలేక పోయిందని విమర్శించారు. ప్రతి ఇంటికి ఐదు లక్షల నుంచి పది లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. చనిపోయిన వారి కుటుంబాలకు 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. వరద బాధితులకు సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించిందని హరీష్ రావు విమర్శించారు.

PTC, ఖమ్మం

<u>**కిషన్ రెడ్డి**</u>

రాష్ట్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు , వరదల కారణంగాదెబ్బతిన్న ప్రాంతాల్లో సహాయ చర్యలు ముమ్మరం చేయాలని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈరోజు హైదరాబాద్ లో బీజేపీ పార్టీకార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం NDRF, SDRF కింద ఇచ్చిన నిధులను ఈవిపత్తు కాలంలో వినియోగించి బాధితులను ఆదుకోవాలని మంత్రి కోరారు. వరదల సమయంలో కేంద్రమంత్రులు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటనల ద్వారా అధికారులను ఇబ్బంది పెట్టొద్దన్నది తమ ఉద్దేశమని , పరిస్థితులుమెరుగు పడ్డాక కేంద్రమంత్రులు ఆయా ప్రాంతాల్లో పర్యటించి.. అవసరమైన సహాయంచేస్తారని మంత్రి చెప్పారు. కేంద్రబృందాలు పర్యటించి అదనపు నిధులను మంజూరుచేస్తాయన్నారు. వ్యాధులు ప్రబలకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలనిసూచించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న హైదరాబాద్ విమోచన

దినోత్సవానికికేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని తెలిపారు. 75 సంవత్సరాల తర్వాత తెలంగాణ విమోచన దినోత్సవం ,గణేష్ నిమజ్జనం ఒకేసారి రావడం యాదృచ్ఛికమన్నారు.

**MSM**

**RESUE:**

నాగర్‌కర్నూల్ జిల్లాలో పొంగి ప్రవహిస్తున్న డిండి కాలువలో చిక్కుకున్న పిల్లలు, మహిళలతో సహా 10 మంది గిరిజనులను పోలీసులు రక్షించారు. భారీ వర్షాల కారణంగా అనూహ్యంగా నీటిమట్టం పెరగడంతో చేపల వేట కోసం డిండి కాలువ లోకి వెళ్లిన - అచ్చంపేట మండలం, బొమ్మన్నపల్లి వాసులు 10 మంది గల్లంతయ్యారు. నిన్న సాయంత్రం నుండి , వారు అక్కడ చిక్కుకుపోయి, రాత్రంతా గడిపారు. స్థానికులు పోలీసులను అప్రమత్తం చేయడంతో , పోలీసు సహాయ చర్యల బృందం సంఘటనా స్థలానికి చేరుకుంది. వర్షం వల్ల, చీకటి వల్ల వాతావరణం, పరిస్థితులు సహకరించకపోవడంతో పోలీసులు వెనుదిరిగారు. అయితే, వారు ఈ ఉదయం రెస్క్యూ ఆపరేషన్‌ను కొనసాగించి, మొత్తం 10 మంది గిరిజనులను రక్షించారు.

**DESK**

**RELIEF:**

ఆంధ్రప్రదేశ్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యలు పెద్దఎత్తున కొనసాగుతున్నాయి. హెలికాప్టర్లలో ఆహార ప్యాకెట్లు , తాగునీరు, పాలను చేరవేస్తున్నారు. విజయవాడ నగరంలోని అజిత్‌సింగ్ నగర్, ఆర్‌ఆర్ పేట్, పాయకాపురం, ప్రకాష్ నగర్, రాజీవ్ నగర్, అంబాపూర్, వాంబే కాలనీ, అయోధ్యనగర్ తో సహా 14కి పైగా డివిజన్లు ఇప్పటికీ మూడు నుంచి ఐదు అడుగుల మేర నీటిలోనే ఉన్నాయి. ఇప్పటి వరకు 12 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రాష్ట్రంలో వరదలు , వర్షాలకు సంబంధించిన ఘటనల్లో ఇప్పటి వరకు 17 మంది మృతి చెందగా, ముగ్గురు గల్లంతైనట్లు అధికార వర్గాలు తెలిపాయి. అక్షయపాత్ర , ఒక స్వచ్ఛంద సంస్థ, హోటల్ యజమానుల సంఘం - లక్ష మందికి పైగా బాధితులకు ఆహారం అందిస్తున్నాయి. ప్రభావిత ప్రాంతాల్లో హెలికాప్టర్లు ఆహార ప్యాకెట్లు , పాలు, తాగునీరు

అందజేస్తున్నాయి. గత రెండు రోజులుగా కలెక్టర్ కార్యాలయంలోనే మకాం వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు - సహాయ చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఈరోజు కూడా చంద్రబాబు నాయుడు వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో వరదల కారణంగా మొత్తం 4 లక్షల 48 వేల మంది ప్రభావితమయ్యారని, బాధితుల కోసం వివిధ ప్రాంతాల్లో 176 సహాయ శిబిరాలను ఏర్పాటు చేశామని అధికార వర్గాలు తెలిపాయి.

**DESK**

**WEATHER:**

తెలంగాణ వ్యాప్తంగా నిరంతరాయంగా రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో భారత వాతావరణ శాఖ అనేక జిల్లాలకు ఎల్లో అలెర్ట్ ప్రకటించింది. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు మెరుపులు, ఈదురుగాలులు నెలకొంటాయని హెచ్చరించింది. కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ హెచ్చరించింది. కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో రేపు భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.

PN

<u>కరీంనగర్ కలెక్టర్</u>

వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుకావాలని, సరైన కారణం లేకుండా వారికి సెలవు మంజూరు చేయరాదని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాస్టల్ వార్డెన్లను, సంక్షేమ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ జిల్లా కేంద్రం లోని సుభాష్ నగర్ ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లో ఉన్న విద్యార్థులతో మాట్లాడారు. హాస్టల్లో వసతుల గురించి అడిగి

తెలుసుకున్నారు. వార్డెన్లు రోజువారీగా కళాశాలకు హాజరవుతున్న విద్యార్థుల వివరాలను తప్పక నమోదు చేయాలని అన్నారు.

పిటిసి, కరీంనగర్

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 03rd SEPTEMBER, 2024**
**SDP: BSR.** **PAGE NO: 01**

**FLOODS - KHAMMAM:**

Chief Minister Revanth Reddy attributed the heavy flooding in Khammam to illegal encroachments in the area. During his visit to the flood-affected regions in the district, the Chief Minister addressed the media, stating that the retaining wall of the Munneru stream would be raised after consulting with engineers. He also emphasized that encroachments would be removed following a mapping exercise in coordination with the Survey of India. The district recorded an unprecedented 42 cm of rainfall, a figure never seen before in its history. Chief Minister noted that the government's high-alert measures had helped minimize the loss of life due to the floods. Expressing his frustration, the Chief Minister criticized former Minister and BRS leader Harish Rao for his comments on the floods. He urged Harish Rao to address the issue of encroachments by his fellow BRS leader Puvvada Ajay Kumar, who allegedly constructed a hospital on encroached land. The Chief Minister called on Harish Rao to advocate for the removal of such illegal structures. He said the state government had written to the central government seeking assistance. Earlier in the day, the Chief Minister visited Sitaram Nayak Thanda in Mahabubabad district, where he described the situation as a tragic consequence of nature's fury. He acknowledged that the government had taken measures to mitigate the damage, but there was still significant loss of life and property. He instructed the district collector to assess the situation and submit a report to the government to consider elevating the three tandas including Sitaram Nayak Thanda to village panchayat status. The Chief Minister also announced that orders would be issued to build new houses for the residents of the three tandas under the Indiramma housing scheme. He assured farmers affected by the rains that the state government would provide support to help them recover their losses. 23 PTCs

-

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 03rd SEPTEMBER, 2024**

**SDP: BSR.**

**PAGE NO: 02**

**RESCUE**:

After an intense rescue operation, Police have successfully rescued 10 tribal people including children and women, who were trapped in the swollen Dindi canal in Nagarkurnool district. The 10 people, the residents of Bommannapally of Achampet mandal, who had crossed the Dindi canal for fishing got stranded as water levels unexpectedly increased due to heavy rains. Since last evening, they were stranded there and had spent the entire night even the water levels continued to rise. After locals alerted the police, a team reached the spot but owing to poor visibility and rising water levels, the police could not complete the operations. However, they resumed the rescue operation this morning and successfully rescued all the 10 tribals. 09 DESK

**RELIEF**:

In Andhra Pradesh, the relief operations are being carried out in a big way in the rain and flood-affected areas in the city and helicopters were dropping food packets, drinking water, and milk. More than 14 divisions in the city including Ajit Singh Nagar, RR Pet, Payakapuram, Prakash Nagar, Rajiv Nagar, Ambapura, VAMBAY colony and Ayodya Nagar are still in three to five feet of water. So far over 12,000 people have been shifted to safer places. Sources said that 17 people have been killed so far in flood and rain-related incidents in the state and three were missing.The Akshayapatra, an NGO and hotel owners association were providing food for over one lakh victims. Helicopters were dropping food packets, milk, and drinking water in the affected areas. Chief Minister Chandrababu Naidu who has been camping in the Collector’s office for the last two days is monitoring the relief operations constantly. He visited the flood-affected areas today also. Official sources said that a total number of 4.48 lakh people were affected by the floods in Andhra Pradesh and 176 relief camps were set up for the victims at various places. 14 DESK

**T & U :** 46

**ALL INDIA RADIO: HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 03rd SEPTEMBER, 2024**

**SDP: BSR.**

**PAGE NO: 03**

**DONATION**:

The Telangana Government Employees' Joint Action Committee (JAC) today announced that they would donate one day's basic pay to the Chief Minister's

Relief Fund. This collective contribution is expected to total 100 crore rupees. The donation will be made by employees, gazetted officers, teachers, labourers, contract workers, outsourcing staff and pensioners. The JAC appealed to Chief Minister Revanth Reddy to deduct the amount from their September salary and deposit it into the government treasury. JAC Chairman V Lacchi emphasised the severity of the situation, describing it as the worst disaster since the formation of the new State government. 08 54
P N

**HYDRAA**:

To evolve a foolproof system on the lines of Hyderabad Disaster Response and Asset Protection Agency (HYDRAA) to remove all encroachments on lakes/tanks and nalas to protect the water bodies and prevent flooding. The Chief Minister issued directions to this effect during a meeting held in Mahabubabad Collectorate on Tuesday (September 3, 2024) to review the situation arising out of heavy rains that battered Mahabubabad district in the past three days. He visited some of the rain/flood affected areas before holding the review meeting.
07 PN

**WEATHER**

Amid two days of incessant rainfall across Telangana, the India Meteorological Department (IMD) has issued a yellow alert for several districts in the State . The alert warns of heavy rain, thunderstorms, lightning and gusty winds over the next two days. Heavy rainfall is expected in the districts of Komaram Bheem Asifabad, Mancherial, Jayashankar Bhupalapally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Suryapet, Mahabubabad, Warangal, Hanamkonda, and Jangaon. The IMD forecast heavy rain in Komaram Bheem Asifabad, Mancherial, Jayashankar Bhupalapally, and Mulugu tomorrow. 08
P N

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 03rd SEPTEMBER, 2024**

**SDP: BSR.**



**T E N S I O N** :

Tension prevailed in Khammam town as Congress workers attacked the convoy of former minister and senior BRS MLA T Harish Rao. The incident occurred when Harish Rao along with former ministers P Sabitha Indra Reddy, Puvvada Ajay Kumar, ex-MP Nama Nageswara Rao and others visited Bokkalagadda and Venkatesh Nagar in Khammam town to distribute essential commodities to families affected by the recent floods. Some of the Congress workers entered into heated arguments with BRS workers against the visit of BRS

leaders in the area. The clash turned violent as Congress workers started hitting BRS workers and then both the groups resorted to fisticuffs. 09 PTC

**DHARNA**:

The Telangana Electricity Backward Classes and Other Castes Employees Joint Action Committee (JAC) will be holding a maha dharna at Vidyut Soudha in Hyderabad tomorrow to voice its dissatisfaction with the prolonged delay in promotions. According to JAC chairman K Kumar Swamy, BC and OC employees from several departments including TG TRANSCO, GENCO, SPDCL, and NPDCL, have been waiting for their promotions for over two years and despite multiple requests, the management had not taken any concrete action to resolve their concerns. But so far the power utilities management was not implementing the order, he said.A large number of BC and OC employees of power utilities from all the districts would taking part in the maha dharna, he informed. 10 88 PN

**HEAD LINES**

01.Chief Minister says all encroachments to be removed following a mapping exercise in coordination with the Survey of India.

02.Chief Minister tours flood hit Mahabubabad district and terms the situation as a tragic consequences of nature's fury.

03.Tension prevailed in Khammam town as Congress workers attacked the convoy of former minister and senior BRS MLA T Harish Rao.

04.The India Meteorological Department (IMD) issues yellow alert for several districts in the State.

**O R D E R**

FLOODS-KHAMMAM → HYDRAA → RESCUE →
TENSION → ////BREAK//// → DONATION →
RELIEF → WEATHER → DHARNA →
WAQF-JPC → AND OTHER ITEMS ( IF ANY) →